క్లుప్తంగా

క్రీడా మైదానం పరిశీలన

కొల్లిపర: 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమంలో భాగంగా క్రీడల నిర్వహణకు శుక్రవారం మండలంలోని వివిధ పాఠశాలల్లో క్రీడా మైదానాలను పరిశీలించినట్లు ఎంపీడీవో వి.విజయలక్ష్మి తెలిపారు. వల్లభాపురం, తూములూరు, కొల్లిపర గ్రామాలల్లోని జెడ్పీ ఉన్నత పాఠశాలలు పరిశీలించి, తగు నివేదిక ఉన్నత అధికారులకు అందించటం జరుతుందన్నారు. ఆటల పోటీలకు ఆసక్తి ఉన్న విద్యార్థులు సచివాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఏవో వి.చంద్రమోహన్ ఉన్నారు.

కార్తీక వన సమారాధన రేపు

తెనాలిఅర్బన్: తెనాలి పట్టణ ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వన సమారాధనను నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు భాస్కరుని శ్రీనివాసరావు తెలిపారు. బోసు రోడ్డులోని వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కుటుంబ సభ్యులతో అందరూ హాజరు కావాలని కోరారు. ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి సాధు ప్రతాప్‌కుమార్, కొల్లా గురునాధ గుప్తా, పలువురు నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఎంప్లాయీస్ అసోసియేషన్ గుర్తింపుపై హర్షం

తెనాలిఅర్బన్: ఏపీపీటీడీ వైఎస్సార్ ఎంప్లాయీస్ అసోసియేషన్‌కు ప్రధాన సంఘంగా గుర్తింపునిస్తూ జీవో నెంబర్ 123ను విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆ సంఘ తెనాలి ఆర్టీసీ డిపో నాయకులు శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. సంఘ గుర్తింపునకు కృషి చేసిన ఏపీజీఈఎఫ్ అధ్యక్షుడు కాకర్ల వెంకటరామిరెడ్డి, వైఎస్సార్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి డీఎస్‌పీరావుకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఉద్యోగులకు స్వీట్లు పంచి బాణ సంచా కాల్చారు. కార్యక్రమంలో గుంటూరు రీజినల్ సెక్రటరీ వాగోలు జయరావు, గౌరవాధ్యక్షుడు డాక్టర్ కనపర్తి అబ్రహాం లింకన్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

మున్నంగి(కొల్లిపర): మండల పరిధిలో మున్నంగి గ్రామంలో ఇటీవల మాగులూరి అశోక్ పూరిల్లు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. ఈ క్రమంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి శుక్రవారం అగ్ని ప్రమాద బాధితుడిని పరామర్శించి, రూ.10వేల ఆర్థిక సహాయం, వంట సామగ్రి, నూతన వస్త్రాలు అందజేశారు. అనంతరం మున్నంగి గ్రామానికి చెందిన మునికోటిపురం సోషల్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా రూ.5వేలు నగదు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ మండల కన్వీనర్ ఆరిగ చంద్రారెడ్డి, మునికోటిపురం సోషల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు కల్లం వెంకటప్పారెడ్డి, కార్యదర్శి వేమూరి సురేష్, మండల సమాఖ్య అధ్యక్షురాలు తమ్మా సుజాత పాల్గొన్నారు.

పంచారామాలు, శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు



డిపో మేనేజర్ రాజశేఖర్

తెనాలిఅర్బన్: కార్తిక మాసాన్ని పురస్కరించుకుని పంచారామాలు, శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆర్టీసీ తెనాలి డిపో మేనేజర్ ఎ.రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచారామాలైన సామర్లకోట, ద్రాక్షారామం, పాలకొల్లు, భీమవరం, అమరావతిలకు కార్తిక మాసంలో ప్రతి శని, ఆదివారాల్లో రాత్రి 8గంటలకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు చెప్పారు. అలాగే శైవ క్షేత్రాలైన యాగాటి, మహానంది, శ్రీ శైలంకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు వివరించారు. అరుణాచలం, శ్రీ కాళహస్తి, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, శబరిమలకు అయ్యప్ప భక్తుల కోసం ప్రత్యేక బస్సు సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇతర వివరాలకు తెనాలి ఆర్టీసీ డిపో ఫోన్ నెంబర్ 7382897598, 7382892492లో సంప్రదించాలని సూచించారు.

అరవింద స్కూల్‌లో సిద్ధి డే వేడుకలు



దివ్య దీపిక సంచికను ఆవిష్కరిస్తున్న నాగమణి

తెనాలిఅర్బన్: నాజర్‌పేటలోని అరవింద విద్యా కేంద్రంలో మహాయోగి అరవిందుల సిద్ధి డే వేడుకల సందర్భంగా శుక్రవారం సామూహిక ధ్యానం కార్యక్రమాన్ని నిర్వహించారు. మాతా పతాకాలతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం దివ్య దీపిక సంచికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ సంపూర్ణ, ఎస్.నాగమణి, వై.బాషా, వై.పద్మశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

గుంటూరు ఈస్ట్: మహిళ ఆత్మహత్యపై అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. శ్రీనగర్ 7వ లైనుకు చెందిన ప్రభు కిశోర్ అప్పుల పాలై కొద్దిరోజుల కిందట కుటుంబ సభ్యుల్ని వదిలేసి వెళ్లిపోయాడు. అతని ఆచూకీ దొరక్క పోవడంతో భార్య బి.చిన్నారి (38) మస్తాపం చెంది శుక్రవారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న సీఎం జగన్



2వ వార్డులో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రాధిక, వేదికపై వైస్ చైర్‌పర్సన్ నాగవేణి



అన్నవరంలో మాట్లాడుతున్న ఎంపీపీ పద్మావతి

మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక

తెనాలిఅర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో సుపరిపాలన అందుతోందని మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అన్నారు. రెండోవ వార్డు లింగారావు సెంటర్-2 సచివాలయ పరిధిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 2వ వార్డులో ఇప్పటి వరకు రూ.18.53 కోట్లతో సంక్షేమ పథకాలు అందించినట్లు చెప్పారు. సచివాలయంలో లబ్ధిదారుల వివరాలు తెలియజేసే బోర్డును, ఏపీకి జగన్ ఎందుకు అవసరం బుక్‌లెట్‌ను చైర్‌పర్సన్ రాధిక ఆవిష్కరించారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్, మేనేజర్ అప్పలరాజు, ఏఈ ఫణీంద్ర, వైఎస్సార్‌సీపీ తెనాలి పట్టణ క్లస్టర్-1 కన్వీనర్ మద్దాలి శేషాచలం పాల్గొన్నారు.

■ పట్టణంలోని 21వ వార్డు మారీసుపేట-1లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాజీ చైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్ పాల్గొని, రణరంగచౌక్‌లోని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. సచివాలయంలో లబ్ధిదారుల వివరాల బోర్డును, బుక్‌లెట్‌ను చైర్‌పర్సన్ రాధిక ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ తెనాలి పట్టణ క్లస్టర్-2 కన్వీనర్ షేక్ దుబాయ్‌బాబు పాల్గొన్నారు.

■ 24వ వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మారీసుపేట రెండుగేట్ల మధ్యలోని సచివాలయం వద్ద శుక్రవారం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక పాల్గొని, వివరాలు తెలియజేసే బోర్డును, ఏపీకి జగన్ ఎందుకు అవసరం బుక్ లెట్‌ను ఆవిష్కరించారు. కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం

అన్నవరం(కొల్లిపర): సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ భీమవరపు పద్మావతి అన్నారు. అన్నవరం గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా.. పల్లెకు పోదాం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. సంక్షేమ, అభివృద్ధి పథకాల బోర్డును ఆవిష్కరించారు. సర్పంచ్ తాత లక్ష్మి, శ్రీనివాసరావు, ఎంపీటీసీ తుమాటి భీమారాణి, భీమవరపు సంజీవరెడ్డి, ఈవోపీఆర్డీ పూర్ణశంకరరావు, పంచాయతీ కార్యదర్శి శంకర్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

పట్నంబజారు: నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని వెస్ట్ ట్రాఫిక్ సీఐ కె.శ్రీనివాసరావు స్పష్టం చేశారు. వెస్ట్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఇష్టానుసారంగా జీబ్రా లైన్లు దాటినా, ట్రిపుల్ రైడింగ్, స్నేక్ డ్రైవింగ్, బైక్ రేస్ చేపట్టినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

■ సొంతింటి కల నెరవేరిన వేళ..!



తెనాలి: పేదల సొంతింటి కల నెరవేర్చాలన్న భావనతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన ఇళ్ల స్థలాలు లబ్ధిదారుల ఆశలను నిజం చేస్తున్నాయి. పట్టణానికి చెందిన చిరుద్యోగి యడ్లపల్లి రాధాకృష్ణ, సాయిభవానీ దంపతులు సొంతింటి కలను సాకారం చేసుకున్నారు. పెదరావూరు-2 జగనన్న లే అవుట్‌లో రాధాకృష్ణ భార్య సాయిభవాని పేరిట ఇంటిస్థలం మంజూరైంది. ఎమ్మెల్యే శివకుమార్ చేతుల మీదుగా పట్టాను అందుకున్నారు. ప్రభుత్వం అందించిన నగదు, తాము కూడబెట్టుకున్న డబ్బులు కలుపుకుని చక్కగా ఇంటిని నిర్మించుకున్నారు. శుక్రవారం మంచిరోజు కావటంతో గృహప్రవేశం చేశారు. వారి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ గృహప్రవేశానికి హాజరయ్యారు. సత్యనారాయణస్వామి వ్రతపూజలో పాల్గొన్నారు. ఆ దంపతులు ఎమ్మెల్యేకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు.

ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

తెనాలిరూరల్: ఆటో డ్రైవర్లు ఖచ్చితంగా నిబంధనలు పాలటించాలని ప్రాంతీయ రవాణాశాఖాధికారి కె.ప్రసాద్ అన్నారు. పట్టణంలో శుక్రవారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు పాటించన పలు స్కూల్, సాధారణ ఆటోలు, ఇతర వాహనాలను గుర్తించి రూ.1.05 లక్షలు జరిమానా విధించారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ టి.రాఘవరావు, ఏఎంవీ మధుసూదనరావు, ట్రాఫిక్ ఎస్ఐ శివరామయ్య ఉన్నారు.

ఆశ్రమానికి అనాథ రోగి అప్పగింత

గుంటూరు మెడికల్: క్యాన్సర్‌తో బాధ పడుతున్న అనాథకు చికిత్స చేసి సేవా సంస్థకు అప్పగించినట్లు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ శుక్రవారం తెలిపారు. వారం రోజుల కిందట అరండల్‌పేట నుంచి అంబులెన్స్‌లో నాట్కో క్యాన్సర్ ఆసుపత్రికి ప్రసాద్ అనే వ్యక్తిని తీసుకు వచ్చారని చెప్పారు. క్యాన్సర్ విభాగం వైద్యులు సేవలు అందించారని తెలిపారు. ఆయన కోసం ఎవరూ రాకపోవడంతో ఆర్.ఆర్. మూర్తి వృద్ధుల సేవా సంస్థకు అప్పగించినట్లు చెప్పారు. నాట్కో సెంటర్ నుంచి పాత గుంటూరు లోని సేవా సంస్థ అంబులెన్స్‌లో ప్రసాద్‌ను తీసుకుని వెళ్లినట్లు చెప్పారు. రోగిని అక్కున చేర్చుకున్న సంస్థ నిర్వాహకులు ఆర్.రామమూర్తి, ఆర్.ప్రసూనాదేవికి సూపరింటెండెంట్ కృతజ్ఞతలు తెలిపారు.

నిరుద్యోగ యువతకు ట్యాలీలో ఉచిత శిక్షణ

గుంటూరు ఎడ్యుకేషన్: ఉన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ట్యాలీ కోర్సులో ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు సంస్థ అడ్మిషన్స్ కో-ఆర్డినేటర్ హరిప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ పాస్, ఫెయిల్ అయిన 18 నుంచి 26 ఏళ్ల మధ్య వయసు కలిగిన అభ్యర్థులకు ట్యాలీ, జీఎస్టీ, కంప్యూటర్, కమ్యూనికేషన్, లైఫ్, ఇంటర్వ్యూ స్కిల్స్‌తో పాటు స్పోకెన్ ఇంగ్లిష్, వర్క్ ఎథిక్స్ అంశాల్లో బెంగుళూరులో 35 రోజుల పాటు ఉచిత భోజన, వసతితో శిక్షణ కల్పిస్తామని వివరించారు. శిక్షణానంతరం వివిధ సంస్థల్లో రూ.15వేలకు పైగా కనీస నెలసరి వేతనంతో ఉద్యోగం కల్పిస్తామని, నిరుద్యోగ యువతకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 9000487423 నంబర్లో సంప్రదించాలని సూచించారు.

అంతర కళాశాలల మహిళా వాలీబాల్ పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న ప్రొఫెసర్ జాన్సన్

తెనాలి: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర కళాశాలల మహిళా వాలీబాల్ పోటీలు శుక్రవారం స్థానిక జేఎంజే మహిళా కాలేజీలో ఆరంభమయ్యాయి. రెండు రోజులు జరిగే ఈ పోటీల్ని యూనివర్సిటీ ఎడ్యుకేషన్ డీన్ అండ్ డైరెక్టర్ ప్రొఫెసర్ జాన్సన్ ప్రారంభించారు. క్రీడలతో కలిగే ప్రయోజనాల్ని ఆయన వివరించారు. ప్రతిభ చూపినవారికి క్రీడా కోటాలో ఉద్యోగ అవకాశాలు కూడా ఉంటాయని చెప్పారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొనాలని సూచించారు. యూనివర్సిటీ పరిశీలకుడు డాక్టర్ ధనుంజయరావు, కాలేజీ కరస్పాండెంట్ థెరెసమ్మ, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ మేరీ శారద, సిస్టర్ అముల్ మేరి పాల్గొన్నారు. ఈ పోటీల్లో గుంటూరు, ఒంగోలు, చొడవరం, గోరంట్ల, జేఎంజే మహిళా కాలేజీ, ముప్పాళ్ల, యూనివర్సిటీ కాలేజీల మహిళా జట్లు పాల్గొంటున్నాయని జేఎంజే వ్యాయామ అధ్యాపకురాలు కె.అరుణ సుజాత తెలిపారు. శ్రావ్య, మేఘన స్వాగతం పలికారు.

అంతర్జాతీయ సదస్సుల బ్రోచర్ల ఆవిష్కరణ

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎంబీఏ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు బ్రోచర్‌ను శుక్రవారం వీసీ ఆచార్య పి. రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వేదికగా హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు. సదస్సు డైరెక్టర్, ఎంబీఏ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగాధిపతి డాక్టర్ బి. నాగరాజు మాట్లాడుతూ 'ఎమర్జింగ్ ట్రెండ్స్ అండ్ ఆపర్చునిటీస్ ఇన్ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్' అనే అంశంపై మార్చి 15 నుంచి 17 తేదీల్లో అంతర్జాతయ సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు.

సోషియాలజీ, సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో..

నాగార్జున విశ్వవిద్యాలయ సోషియాలజీ, సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సదస్సు బ్రోచర్‌ను శుక్రవారం వీసీ ఆచార్య పి. రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సదస్సు డైరెక్టర్ ఆచార్య వి. వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ 'నెట్ వర్కింగ్ అండ్ ఇంటర్ ఫేసింగ్ ఆఫ్ నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్స్ ఫర్ కన్వర్జెన్స్ ఇన్ సోషల్ యాక్షన్' అనే అంశంపై వచ్చే ఏడాది మార్చి 1, 2 తేదీల్లో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు.

రేపు కవి సమ్మేళనం

పాత గుంటూరు: బ్రాడీపేటలోని సీపీఎం కార్యాలయంలో బాపు రమణ, బాలు కళాపీఠం నవ్యాంధ్ర రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు కవి సమ్మేళనం జరుగుతుందని నిర్వాహకులు బి.జనార్ధన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ రమణ యశస్వి రచించిన సప్తపదులు పుస్తకావిష్కరణ, అనంతరం సమ్మేళనం జరుగుతుందని పేర్కొన్నారు.



Exclusive Inaugural Offer

GOLD COIN

Buy Stunning Silver Jewellery and receive a Complimentary Gold Coin!*

15% off

Enjoy 15% Off* on Making Charges for every purchase of exquisite silver articles.

*Terms & Conditions apply

#22-6-72, T.B. Road, Kothapeta, Tenali | +91 97053 77466 | gokulamsignaturejewels@gmail.com